SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 146 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | శనివారం 15-08-2026

### ప్రభుత్వం చెరుకు రైతుల నడ్డి విరుస్తోంది..

# ఫ్యాక్టరీల మూసివేతకు కుట్ర

**చక్కెర ఫ్యాక్టరీ కోసం పోరాడుతాం.. అమర్నాథ్**

- వ్యవసాయం దండగ అనే విధంగా పాలన సాగిస్తున్నారని గుడివాడ మండిపాటు
- ఏటికొప్పాక, తాండవ, భీమసింగి వంటి చక్కెర ఫ్యాక్టరీలను మూసివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపణ
- చెరుకు రైతుల బకాయిలను చెల్లించాలని డిమాండ్



కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని దండగ అనే విధంగా పాలన సాగిస్తూ చెరుకు రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మండిపడ్డారు. మిగతా 2లో

### ఆగస్టు చివరి నాటికి ఆ ప్రాజెక్టుల లెఫ్ట్ మెయిన్ కెనాళ్లు ప్రారంభం



నిబంధనల ప్రకారమే శ్రీశైలం నీటిని వాడుకుంటున్నాం: మంత్రి నిమ్మల

నిబంధనల ప్రకారమే శ్రీశైలం నీటిని ఆంధ్రప్రదేశ్ వినియోగించుకుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

జలవివాదాలపై ఆయన స్పందించారు.

నిబంధనల ప్రకారమే శ్రీశైలం నీటిని ఆంధ్రప్రదేశ్ వినియోగించుకుంటుందని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. జలవివాదాలపై ఆయన స్పందించారు. మిగతా 2లో

### జీఆర్ఎంబీ అజెండా నుంచి

# తెలంగాణ వ్యతిరేక అంశాలు తొలగించాలి

**జీఆర్ఎంబీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం..**

- అర్ధసత్యాలు, అబద్ధాలు, కట్టుకథలతో చరిత్రను మార్చలేరని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు.
- వాస్తవాలు వెలుగులోకి రాకుండా అడ్డుకోలేరని తెలిపారు.
- కాళేశ్వరం లేకుండానే రికార్డు పంటలు పండాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రచారం చేస్తోందని నిలదీశారు.



అర్ధసత్యాలు, అబద్ధాలు, కట్టుకథలతో చరిత్రను మార్చలేరని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. వాస్తవాలు వెలుగులోకి రాకుండా అడ్డుకోలేరని తెలిపారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డిని ఎక్స్ వేదికగా హరీశ్ రావు ప్రశ్నించారు. కాళేశ్వరం లేకుండానే రికార్డు పంటలు పండాయని మిగతా 2లో

### నేను కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదు



- కాంగ్రెస్ పార్టీలో బయటి నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువయిందన్న రాజగోపాల్ రెడ్డి
- రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలతో పార్టీలో రేగిన దుమారం
- తాను పార్టీ నేతలను విమర్శించలేదన్న మునుగోడు ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీలో బయట నుంచి వచ్చిన వారి పెత్తనం ఎక్కువైందంటూ తాను చేసిన వ్యాఖ్యలపై మిగతా 2లో

- సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- పోలవరం, వెలిగొండ ప్రాజెక్టుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 89.9 శాతం మేర పోలవరం సివిల్ పనులు పూర్తయినట్టు వెల్లడి
- గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ పనులు చేపట్టాలని ప్రత్యేక సూచన
- రాష్ట్రంలో వర్షపాతం, భూగర్భ జలాలపైనా సమావేశంలో చర్చ
- ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.
- పోలవరం, వెలిగొండ సహా రాష్ట్రంలోని ప్రాధాన్యతా ప్రాజెక్టుల పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.
- పోలవరం ప్రాజెక్టులో నిన్నటి వరకు 89.9 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### ప్రాధాన్యతా క్రమంలో

# 36 ప్రాజెక్టులు పూర్తి చేయాలి

**యుద్ధప్రాతిపదికన పోలవరం పనులు..**



ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన సాగునీటి ప్రాజెక్టుల పనుల పురోగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ సహా రాష్ట్రంలోని ప్రాధాన్యతా ప్రాజెక్టుల పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మిగతా 2లో

### సోషల్ మీడియాలో హద్దు దాటొద్దు



- జనసేన శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక మార్గదర్శకాలు!
- సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు, ప్రసార మాధ్యమాల వివాదాల వ్యవహారంలో నిత్యం తలెత్తుతున్న వివాదాల నేపథ్యంలో జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది.
- సోషల్ మీడియాలో హద్దు దాటొద్దని జనసేన శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక మార్గదర్శకాలు విడుదల చేశారు.

సోషల్ మీడియాలో పెట్టే పోస్టులు, ప్రసార మాధ్యమాల వివాదాల వ్యవహారంలో నిత్యం తలెత్తుతున్న వివాదాల మిగతా 2లో

# ‘పీల్చింది మా రక్తమే’



- పాక్ హెచ్చరికకు ఒమర్ అబ్దుల్లా స్ట్రాంగ్ కౌంటర్..!
- పాకిస్థాన్‌తో 1960లో కుదిరిన సింధు జలాల ఒప్పందాన్ని ఇక శాశ్వతంగా రద్దు చేయాలని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా డిమాండ్ చేశారు.

పాకిస్థాన్‌తో 1960లో కుదిరిన సింధు జలాల ఒప్పందాన్ని ఇక శాశ్వతంగా రద్దు చేయాలని జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మిగతా 2లో


# సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!

- బ్రిక్స్ సదస్సుకు హాజరయ్యే అవకాశాలు
- ఇటీవలే భారత్‌కు వచ్చిన ఇరాన్ విదేశాంగ మంత్రి
- పశ్చిమాసియా భద్రతలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని వ్యాఖ్య
- ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ భారత పర్యటనకు ప్రాధాన్యం



ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ సెప్టెంబరులో భారత్‌కు రానున్నట్లు సమాచారం. ఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ సదస్సులో ఆయన పాల్గొననున్నట్లు ఏఎన్ఐ వార్తాసంస్థ వెల్లడించింది. మిగతా 2లో

### హిందూ కుటుంబాలను వేధిస్తూ.. మైనారిటీలకు ఉచిత విద్యుత్ ఇస్తారా?



- పాతబస్తీలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని రేవంత్ చెప్పారన్న రాంచందర్ రావు
- విద్యుత్ బిల్లులు చెల్లించని మైనార్టీలపై సానుభూతి ఎందుకని ప్రశ్న
- ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు
- పాతబస్తీలో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఉచిత విద్యుత్ పథకం అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

పాతబస్తీలో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, ఉచిత విద్యుత్ పథకం అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన... కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు.పాతబస్తీలోని మైనారిటీలు విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని, మిగతా 2లో

- ప్రజలపై చేతబడులా?
- అవి తిరగబడితే ఫామ్‌హౌస్‌ల్లో అష్టదిగ్బంధనమే
- ఇందిరమ్మ టవర్స్‌కు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- పదేళ్లు అధికారంలో ఉన్నవారు ప్రభుత్వం, ప్రజలపై అఘోరా పూజలు చేయించడం దుర్మార్గం
- రాష్ట్రంలో కరువొచ్చి జనాలు అల్లాడిపోవాలని, ప్రభుత్వం బద్నాం కావాలని చేతబడులు చేశారు
- ఎంత ఘోరమైన పూజలు చేసినా దేవుడు, అదృష్టం మా వైపే..
- మా సంకల్పం మంచిది కాబట్టే ఎల్‌నినో సమయంలోనూ వర్షాలు
- అత్యంత విలువైన స్థలంలో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు
- కొనుక్కున్న భూమి 22ఏ జాబితాలో ఉన్నా అంగుళం కూడా పోదన్న సీఎం

### ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0’

# నిర్వహణకు ఆమోదం

**జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలు ఆవిష్కరించిన సీఎం రేవంత్..**

**‘ఇన్వెస్ట్ తెలంగాణ’ థీమ్‌తో సరికొత్తగా..**



మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. భాగ్య నగరంలోని నెక్లెస్ రోడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆయన ఇవాళ (శుక్రవారం) ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. మిగతా 2లో

### ప్రైవేటు వ్యక్తినైన నాపై విచారణ చేసే హక్కు ఎక్కడది..?



- ఒకే క్రైమ్ నెంబర్ పై రెండు కేసులా..?
- దేశంలో ఎక్కడైనా ఉందా..?
- కలెక్టర్ వెంకటేశ్వర్లు అవినీతి చక్రవర్తిగా తయారయ్యారు
- ఇసుకలో రూ. 50 లక్షలు, గ్రావెల్ లో రూ. 25 లక్షలు వసూళ్లు
- ఇక్కడి అక్రమ సంపాదనతో తన మామతో బెంగళూరులో రియల్ ఎస్టేట్ బిజినెస్
- సివిల్ వివాదాలన్నీ జోక్యం చేసుకుంటూ లూటీ చేస్తున్నారు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ల అండదండలతో చిత్తూరు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు అవినీతి సామ్రాజ్యానికి చక్రవర్తిగా తయారయ్యారని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మండపడ్డారు. జిల్లాలోని అన్ని వ్యవస్థలను మిగతా 2లో

# ‘పీల్చింది మా రక్తమే’

డిమాండ్ చేశారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ ఈ ఒప్పందాన్ని నిలిపివేసిన నేపథ్యంలో..ఇకపై పునరుద్ధరించకుండా శాశ్వతంగా రద్దు చేయాలని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్ చేసిన నీటి హెచ్చరికలపై స్పందించిన ఒమర్.. జమ్మూ కాశ్మీర్ ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని భారత్ కఠిన నిర్ణయం తీసుకోవాలని అన్నారు.పాకిస్థాన్‌కు నీటి సరఫరా నిలిపివేస్తే రక్తం పారుతుందంటూ షాబాజ్ షరీఫ్ చేసిన వ్యాఖ్యలపై ఒమర్ ఘాటుగా స్పందించారు. “పీల్చింది మా రక్తమే.. ఈ నదులపై మొదటి హక్కు మాకే ఉంది” అంటూ వ్యాఖ్యానించారు. ఒకవైపు పాకిస్థాన్ కాశ్మీరీల శ్రేయోభిలాషిగా నటిస్తూ, మరోవైపు సింధు జలాల ద్వారా మా రక్తాన్ని పీలుస్తోందని ముఖ్యమంత్రి అన్నారు. నదులపై అసలైన హక్కు జమ్మూ కాశ్మీర్ ప్రజలకే ఉందని, అందువల్ల ఒప్పందం రద్దు శాశ్వతంగా రద్దు చేయాలన్నారు. 2025లో పహల్గామ్ దాడి తర్వాత ఒప్పందాన్ని నిలిపివేయడాన్ని ఆయన సమర్థించారు.1960లో ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ మధ్య సింధు జలాల ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం సింధు నదీ వ్యవస్థలోని ఆరు ప్రధాన నదులను రెండు దేశాలకు కేటాయించారు. తూర్పు నదులైన రావి, బియాస్, సట్లెజ్‌లపై భారత్‌కు ప్రధాన వినియోగ హక్కులు ఉండగా.. పశ్చిమ నదులైన సింధు, జీలం, చెనాబ్‌లపై పాకిస్థాన్‌కు ప్రధాన హక్కులు కల్పించారు. మొత్తంగా నదీ జలాల్లో అధిక భాగం పాకిస్థాన్ వినియోగానికి కేటాయించబడింది.2025 ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించిన తర్వాత భారత్ సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తున్నట్లు భారత ప్రభుత్వం ప్రకటించింది. అనంతరం ఇరు దేశాల మధ్య నీటి అంశం మరింత సున్నితమైన రాజకీయ, దౌత్య అంశంగా మారింది.జమ్మూ కాశ్మీర్‌కు పూర్తిస్థాయి రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీని కూడా ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. అది గొప్ప హామీ అని పేర్కొంటూ.. ఇంకా ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసం తన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.కాశ్మీరీ పండిట్ ఉద్యోగులకు వస్తున్న ఉగ్రవాద బెదిరింపులపై కూడా ఒమర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి హెచ్చరికలను భద్రతా సంస్థలు తేలికగా తీసుకోకూడదని, గతంలో జరిగిన లక్షిత హత్యల నేపథ్యంలో ఉద్యోగులకు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు. ఉగ్రవాదం తగ్గిందని చెబుతున్న సమయంలో ఇలాంటి బెదిరింపులు ఎక్కడి నుంచి వస్తున్నాయో గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇదిలా ఉండగా మహారాష్ట్రలోని నాందేడ్‌లో అకాలీ దళ్ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై జరిగిన దాడిని కూడా ఒమర్ ఖండించారు. జెడ్ ప్లస్ భద్రత ఉన్న వ్యక్తిపై దాడి ఎలా జరిగిందని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ హింసకు స్థానం లేదని, విభేదాలను ఎన్నికలు, ఓట్ల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారుమొత్తంగా సింధు జలాల ఒప్పందం, జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర హోదా, కాశ్మీరీ పండిట్ల భద్రత వంటి కీలక అంశాలపై ఒమర్ అబ్దుల్లా చేసిన తాజా వ్యాఖ్యలు మరోసారి రాజకీయ చర్చకు దారితీశాయి. అయితే ఒప్పందాన్ని శాశ్వతంగా రద్దు చేయాలన్నది ప్రస్తుతం ఒమర్ అబ్దుల్లా చేసిన డిమాండ్.

## సెప్టెంబరులో భారత్‌కు ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్!

2026లో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన భారత్.. 18వ శిఖరాగ్ర సమావేశానికి ఆతిథ్యం ఇవ్వనుంది.భారత్ అధ్యక్షతన జరిగే ఈ సదస్సు ‘బిల్డింగ్ ఫర్ రెసిలియన్స్, ఇన్నోవేషన్, కోఆపరేషన్ అండ్ సస్టెయినబిలిటీ’ అనే అజెండాతో సాగనుంది. 2026 ఆరంభంలో బ్రిక్స్ అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ నుంచి భారత్ స్వీకరించింది.పెజెష్కియాన్ పర్యటనకు మరో ప్రాధాన్యం ఉంది. 2024 అక్టోబరులో రష్యాలోని కజాన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సు సందర్భంగా ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ప్రాంతీయ పరిణామాలపై ఇరువురు నేతలు చర్చించారు.ఇరాన్ 2024లో బ్రిక్స్‌లో పూర్తిస్థాయి సభ్యత్వం పొందింది. అదే సమయంలో ఈజిప్ట్, ఇథియోపియా, యూఏఈ కూడా కూటమిలో చేరాయి. 2025లో ఇండోనేషియా సభ్యత్వం పొందడంతో బ్రిక్స్ పూర్తిస్థాయి సభ్యుల సంఖ్య 11కి చేరింది.ఇటీవలే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ భారత్‌కు వచ్చారు. బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఆయన.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడంలో భారత్ మరింత కీలక పాత్ర పోషించగలదని చెప్పారు. అవసరమైతే భారత్ చేపట్టే నిర్మాణాత్మక ప్రయత్నాలను స్వాగతిస్తామని స్పష్టం చేశారు.హార్ముజ్ జలసంధిలో వాణిజ్య భద్రతకు ఇరాన్ కట్టుబడి ఉంటుందని అరాఘ్చీ తెలిపారు. సైనిక పరిష్కారం కంటే చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకోవడమే మార్గమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెజెష్కియాన్ భారత్ పర్యటనకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

## హిందూ కుటుంబాలను వేధిస్తూ.. మైనారిటీలకు ఉచిత విద్యుత్ ఇస్తారా?

అందుకే వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామనే రీతిలో సీఎం మాట్లాడటాన్ని రాంచందర్ రావు తప్పుబట్టారు. నిబంధనలు పాటించడం లేదని, నిబంధనల ఉల్లంఘన జరిగిందనే సాకుతో హైడ్రా ద్వారా పేద హిందూ కుటుంబాల ఇళ్లను కూల్చివేస్తున్నప్పుడు చూపించని సానుభూతిని, విద్యుత్ బిల్లులు చెల్లించని మైనారిటీల విషయంలో ఎందుకు చూపిస్తున్నారని నిలదీశారు.ఒకవైపు సామాన్య పేద హిందూ కుటుంబాలపై హైడ్రాను ప్రయోగిస్తూ వేధింపులకు గురిచేస్తూ... మరోవైపు మైనారిటీల సంక్షేమం పేరుతో వారు బిల్లులు కట్టకపోవడాన్ని సమర్థిస్తూ ప్రోత్సహించేలా మాట్లాడటం కాంగ్రెస్ నైజానికి నిదర్శనమని మండిపడ్డారు. హిందువుల ప్రయోజనాలను పణంగా పెట్టి మైనారిటీలను ప్రసన్నం చేసుకునే బుజ్జగింపు రాజకీయం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని, ఖిలాఫత్ ఉద్యమం నాటి నుంచి నేటి వరకు వారి విధానంలో ఎలాంటి మార్పు రాలేదని విమర్శించారు. ఓల్డ్ సిటీలో మైనారిటీలు కరెంట్ బిల్లులు కట్టరనే ఆరోపణలు ఉన్నాయని, తమ ప్రభుత్వం వచ్చాక అమలు చేస్తున్న 200 యూనిట్ల పథకం వల్ల ఎక్కువగా మైనారిటీలకే లబ్ధి చెందుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు మండిపడ్డారు. ఎక్స్ వేదికగా ఇవాళ పోస్టు చేసిన ఆయన.. ‘పాతబస్తీలోని మైనారిటీలు విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదని, అందుకే వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని తెలంగాణ సీఎం అన్నారు.

## ప్రైవేటు వ్యక్తినైన నాపై విచారణ చేసే హక్కు ఎక్కడది..?

తన గుప్పిట్లె పెట్టుకుని సివిల్ వివాదాల్లో దూరి తన అధికారంతో శాసిస్తూ కోట్లాది రూపాయలను లూటీ చేసి అవినీతి చక్రవర్తిగా తయారయ్యారని ధ్వజమెత్తారు. తిరుపతిలోని తన నివాసంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ గా వెంకటేశ్వర్లు తనపై తప్పుడు కేసులు నమోదు చేయించడంతో పాటుగా విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ విచారణ చేయించడమేంటని ప్రశ్నించారు. ప్రైవేటు వ్యక్తిగా తనపై విజిలెన్స్ విచారణ జరిపించే అధికారం కలెక్టర్ కు ఎక్కడదని నిలదీసారు. తనను భూ కబ్జాదారుగా, గూండాలుగ్గ చిత్రీకరించేలా విజిలెన్స్ విచారణ నివేదికలో నమోదు చేయించారని భూమన ధ్వజమెత్తారు. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులెవరైనా సరే అవినీతికి పాల్పడితే వారిపై విజిలెన్స్ విచారణ చేపిస్తారు తప్పితే, ప్రైవేటు వ్యక్తినైన తనపై ఏ హక్కుతో కలెక్టర్ వెంకటేశ్వర్లు విచారణ చేయిస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేసారు. చిత్తూరు జిల్లాలో కలెక్టర్ వెంకటేశ్వర్లు ఓ డాకూ మంగల్ సింగ్ వలె, ఇన్ చార్జి మంత్రి అనగాని సత్యవరప్రసాద్ ఓ ఛార్లెస్ శోబ్ రాజ్ వలె వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ ప్రెస్ మీట్ లో ఆయన ఇంకా ఏం మాట్లాడరంటే... తిరుచానూరు పోలీస్ స్టేషన్‌లో నాపై కేసు నమోదు చేసారు. ఈ కేసు నమోదు తీరు అనేక అనుమానాలకు తావిస్తోంది. 2021, 2023 రిట్ పిటీషన్లకు సంబంధించి నాపై కేసు నమోదు చేసి ఆన్ లైన్ పెట్టారు. అయితే రాత్రికి రాత్రే మళ్లీ ఆన్ లైన్ పేరు తొలగించారు. ఒకే క్రైమ్ నెంబర్ తో రెండు కేసులు నమోదు చేయడం దేశంలో ఎక్కడైనా చూసామా.. ? చట్టపరంగా ఎలా సాధ్యమవుతుంది. పోలీసు వ్యవస్థపై రాజకీయ ఒత్తిళ్లు ఉంటే ఇలాంటి అడ్డగోలు అక్రమ కేసులే నమోదు చేస్తారు. దీనిపై హైకోర్టును కూడా ఆశ్రయించాం. .

## నేను కాంగ్రెస్ నాయకులను విమర్శించలేదు

తీవ్ర స్థాయిలో రాజకీయ చర్చ నడుస్తున్న వేళ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లోని శ్రీ సీతారామ చంద్రస్వామి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం లో పాల్గొన్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తాను ఎక్కడా కాంగ్రెస్ పార్టీ నాయకులను కానీ, పార్టీని కానీ విమర్శించ లేదని... విమర్శించబోనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని... భవిష్యత్తులో రాష్ట్ర అభివృద్ధి కూడా ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోనే తాను కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతానని స్పష్టం చేశారు.పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా జెండా మోసిన అసలైన కాంగ్రెస్ నాయకులకు, తెలంగాణ ఉద్యమకారులకు ప్రజాపాలనలో తగిన గుర్తింపు లభించాలనే ఉద్దేశంతోనే తాను మాట్లాడానని ఆయన చెప్పారు. సీమాంధ్ర పాలకులు, కాంట్రాక్టర్ల చెప్పుచేతల్లో తెలంగాణ ప్రభుత్వం లేదా పార్టీ నడవకూడదని సూచించారు. ప్రజాపాలన అంటే కేవలం పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్ల కోసం కాదని... పేద ప్రజల సంక్షేమం కోసమే పనిచేయాలని స్పష్టం చేశారు.

## సోషల్ మీడియాలో హద్దు దాటొద్దు

నేపథ్యంలో జనసేన పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. సోషల్ మీడియాలో హద్దు దాటొద్దని జనసేన శ్రేణులకు పవన్ కల్యాణ్ కీలక మార్గదర్శకాలు విడుదల చేశారు. మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వెలువడ్డ ప్రకటనలో కీలక మార్గదర్శకాలను సూచించారు. సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాలలో మాట్లాడేటప్పుడు, పోస్టులు పెట్టేటప్పుడు జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు సంయమనం పాటించాలని, వాడే భాష, భావ వ్యక్తీకరణలో ఎట్టి పరిస్థితుల్లోనూ పరిధి దాటవద్దని పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అనవసర విషయాలపై అసభ్య పదజాలం వాడటం, వ్యక్తిగత దూషణలకు దిగడం పార్టీ విధానం కాదని ఆయన స్పష్టం చేశారు. మహిళలను గౌరవించి మాట్లాడాలని, పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగానే స్పందించాలని సూచిస్తూ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం కీలక మార్గదర్శ కాలను విడుదల చేసింది.పార్టీ అంతర్గత విషయాలను సామాజిక మాధ్యమాల వేదికగా ఇష్టానుసారం మాట్లాడటం, పార్టీ క్రమశిక్షణకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వ స్ఫూర్తిని నిలబెట్టేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జనసైనికులను రెచ్చగొట్టి అంతర్గత విభేదాలు సృష్టించేందుకు రాజకీయ ప్రత్యర్థులు పన్నే సోషల్ మీడియా కుట్రలు, విష ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

# ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0’ నిర్వహణకు ఆమోదం

అలాగే ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, ఆర్.కృష్ణయ్య, సురేశ్ షెట్కర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్ యాదవ్, మందుల సామేల్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంత రావు, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ హాజరయ్యారు.రాష్ట్రంలో అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక రంగానికి ఊతమిచ్చి అగ్రపథానికి తీసుకెళ్లడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం మరొక భారీ అంతర్జాతీయ సదస్సుకు రెడీ అవుతోంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయం వేదికగా కొనసాగుతోన్న మంత్రివర్గ భేటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహణకు అధికారికంగా ఆమోదం తెలిపారు. రాబోయే డిసెంబర్ 7 నుంచి 3 వరకు అంటే మూడు రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా, గ్లోబల్ స్థాయిలో ఈ సదస్సును నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది.అయితే, గతేడాది నిర్వహించిన సదస్సు కంటే కూడా ఈసారి మరింత ఘనంగా, విస్తృత భాగస్వామ్యంతో ఇన్వెస్ట్ తెలంగాణ థీమ్‌తో ఈ సమ్మిట్‌ను చేపట్టనున్నారు. సదస్సు నిర్వహణకు, దేశ విదేశాల ప్రతినిధులను ఆహ్వానించడానికి, సన్నాహక ఏర్పాట్లను వేగవంతం చేయడానికి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దుతున్న ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను, తెలంగాన రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదికగా ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారుల ముందుకు తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నారు. గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్‌ను మార్చేందుకు ప్రభుత్వం చేపడుతున్న మౌలిక వసతుల కల్పనను ఈ సమ్మిట్‌లో ప్రధానంగా ప్రదర్శించనున్నారు.తెలంగాణలో డిఫెన్స్, ఏరోస్పేస్, ఫార్మా, ఐటీ, గ్రీన్ ఎనర్జీ, మాన్యుఫాక్చరింగ్ వంటి విభిన్న రంగాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న విస్తృత అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ సదస్సును రూపొందిస్తున్నారు. దీంతో పాటు, వివిధ రంగాలలో తెలంగాణకు చెందిన స్టార్టప్‌లు, స్థానిక పరిశ్రమలు సాధించిన రికార్డు విజయాలను, వినూత్నంగా రూపొందించిన కొత్త ఆవిష్కరణలను ప్రదర్శించేందుకు ప్రత్యేక ఎగ్జిబిషన్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేయాలని కేబినెట్ భేటీలో తీర్మానించినట్లుగా సమాచారం. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రి మండలి పలు నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ సదస్సు నిర్వహించనుంది.ఈ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి ‘ఇన్వెస్ట్ తెలంగాణ’ థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని మంత్రులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.‘పదేళ్లు అధికారంలో ఉన్న వారు, పాతికేళ్లు తెలంగాణలో రాజకీయం చేసినవారు ప్రభుత్వం, ప్రజలపై పొరుగు రాష్ట్రాలకు వెళ్లి చేతబడులు, అఘోరా పూజలు చేయించడం అత్యంత దుర్మార్గం. బుద్ధి సరిగ్గా లేకపోతే ఆ క్షుద్ర పూజలే తిరగబడతాయి. అదే గనుక జరిగితే మిమ్మల్ని ఫామ్‌హౌస్‌ల నుంచి బయటికి రాకుండా అష్ట దిగ్బంధనం చేస్తాయి..’ అని సీఎం ఎ.రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. గురువారం కూకట్‌పల్లిలో తొలి ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ‘ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం ఎండిపోవాలని, కరువు వచ్చి జనాలు అల్లాడిపోవాలని, ప్రభుత్వం బద్నాం కావాలని ప్రతిపక్ష నాయకులు పొరుగు రాష్ట్రాలకు వెళ్లి అఘోరా పూజలు, చేతబడులు చేశారు. ఎంత ఘోరమైన పూజలు చేసినా దేవుడు, అదృష్టం మా వైపే ఉన్నాయి. మా సంకల్పం మంచిది కాబట్టే ఎల్ నినో సమయంలోనూ వర్షాలు కురిసి ఎల్లంపల్లి, శ్రీరాంసాగర్‌లు నిండాయి. హైదరాబాద్‌కు తాగునీటి ఎద్దడి లేకుండా పోయింది. చిత్తశుద్ధి, మంచి ఆలోచన ఉన్న మా ప్రభుత్వాన్ని ప్రజల ఆశీస్సులు, దేవుడి దయ ఎల్లప్పుడూ కాపాడతాయి..’ అని సీఎం అన్నారు. ‘గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలను ఊరించి, నగరం నుంచి 40--50 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొల్లూరు, మేడ్చల్ లాంటి ప్రాంతాల్లో కట్టి ఇబ్బందులకు గురిచేసింది.

# ప్రాధాన్యతా క్రమంలో 36 ప్రాజెక్టులు పూర్తి చేయాలి

ఈ సందర్భంగా ప్రాజెక్టుల వారీగా జరుగుతున్న పనుల వివరాలను జలవనరుల శాఖ అధికారులు ఆయనకు నివేదించారు.పోలవరం ప్రాజెక్టులో నిన్నటి వరకు 89.9 శాతం సివిల్ పనులు పూర్తయ్యాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయని, ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-1, గ్యాప్-2 పనులను శరవేగంగా చేపట్టినట్టు తెలిపారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల భారీ వరద ప్రవాహం వచ్చినప్పటికీ, పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కొనసాగించామని నివేదికలో పేర్కొన్నారు.పనుల పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, పలు కీలక సూచనలు చేశారు. డ్యామ్ సైట్ వద్ద రోడ్ల వంటి మౌలిక వసతుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, ప్రాజెక్టు సమీపంలోని గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ, స్థానికుల మనోభావాలను గౌరవించేలా కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో మొత్తం 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడంపై చర్చించారు. రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, లోటు వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి సరఫరా, జలధార-జలహారతి కార్యక్రమాల అమలు వంటి అనేక కీలక అంశాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులకు సంబంధించి పనుల పురోగతి సహా వివిధ అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. లోటు వర్షపాతం, భూగర్భ జలాలు, తాగు నీటి సరఫరా, నిర్వహణా ప్రణాళిక, జలధార- జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో నిన్నటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తైనట్టు అధికారులు తెలిపారు.పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి అవుతున్నట్టు సీఎంకు జలవనరుల శాఖ అధికారులు వెల్లడించారు. ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్-1, గ్యాప్-2లో పనులు శరవేగంగా చేపట్టినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రోడ్ల లాంటి మౌలిక వసతుల పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. ప్రాజెక్టు సమీపంలోని గండి పోచమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్‌ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఇటీవల కాలంలో 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు వచ్చినా పనులకు ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి అధికారులు తెలియజేశారు. ఈ సమీక్షకు మంత్రి నిమ్మల రామానాయుడు, జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.జలవనరుల శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం, భూగర్భ జలాల స్థితిగతులు, తాగునీటి సరఫరా, నీటి యాజమాన్య నిర్వహణా ప్రణాళికలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ‘జలధార-జలహారతి’ కార్యక్రమాల అమలు తీరుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. పోలవరం, వెలిగొండ సహా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాల్సిన 36 సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సీఎం ఈ సందర్భంగా నిశితంగా పరిశీలించారు. రాష్ట్రంలోని వివిధ రిజర్వాయర్లలో ప్రస్తుత నీటి నిల్వలు, ఆయకట్టుకు నీటి విడుదల తదితర కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి రైతులకు నీరు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో పోలవరం ప్రాజెక్టు సివిల్ పనులు ఇప్పటివరకు 89.9 శాతం పూర్తయినట్లు సీఎంకి అధికారులు వివరించారు. అలాగే పోలవరం ఎడమ కాలువ పనులను అత్యంత ప్రాధాన్యతతో, యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని జలవనరుల శాఖ వెల్లడించింది. ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూనే పనుల వేగాన్ని మరింత పెంచాలని సీఎం ఆదేశించారు.30 వేల ఎకరాలు అవసరమని చెప్పిన ఆనాటి ప్రతిపక్ష నేత, అధికారంలోకి వచ్చాక మాట మార్చి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో కీలకమైన సీడ్ యాక్సెస్ రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, గత ఐదేళ్లలో అమరావతిపై జరిగిన కుట్రలను, విధ్వంసాన్ని పూసగుచ్చినట్టు వివరించారు.గత ప్రభుత్వ తీరును ఎండగడుతూ చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. “ఆనాడు అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు, రాజధానికి 30 వేల ఎకరాలు చాలదు, 40-50 వేల ఎకరాలు ఉండాలని ఆనాటి ప్రతిపక్ష నాయకుడు గొంతెత్తారు. తాను కూడా ఇక్కడే ఇల్లు కట్టుకుంటానని నాటకాలు ఆడారు. కానీ, ఎన్నికల్లో గెలిచిన తర్వాత మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేశారు. ఈ చర్య నన్ను తీవ్రంగా బాధించింది” అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రాజకీయ కక్షతోనే అమరావతిని చంపేయాలని చూశారని, ఈ క్రమంలో రైతుల త్యాగాలను అవమానించారని మండిపడ్డారు.అమరావతి నిర్మాణ ప్రణాళికలను ‘గ్రాఫిక్స్’ అని ఎగతాళి చేసిన వారిపై చంద్రబాబు తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. “మేము ప్రపంచ స్థాయి నమూనాలతో ఐకానిక్ భవనాలు ప్లాన్ చేస్తే, వాటన్నిటినీ గ్రాఫిక్స్ అన్నారు. ఆ గ్రాఫిక్స్ నిజమైతే వారి పరిస్థితి ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించుకోవాలి. . అమరావతి నిర్మాణానికి సహకరించిన సింగపూర్ ప్రభుత్వంపై కూడా గత పాలకులు వేధింపులకు పాల్పడ్డారని, వారిని కూడా ఇబ్బంది పెట్టే దుస్థితికి దిగజారారని చంద్రబాబు ఆరోపించారు.

# ప్రభుత్వం చెరుకు రైతుల నడ్డి విరుస్తోంది.. ఫ్యాక్టరీల మూసివేతకు కుట్ర

విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, రాష్ట్రంలో ఉన్న చక్కెర కర్మాగారాలను మూసివేసేందుకు చంద్రబాబు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు.ఏటికొప్పాక, తాండవ, భీమసింగి వంటి సహకార చక్కెర ఫ్యాక్టరీలను మూసివేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అమర్‌నాథ్ ఆరోపించారు. రైతులను ఆదుకుంటున్నామంటూ నలుగురు మంత్రులతో కమిటీ వేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏకైక సహకార చక్కెర కర్మాగారంగా నడుస్తున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి రైతులు సుమారు రూ. 30 కోట్ల విలువైన చెరుకును సరఫరా చేసినా, ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడం దారుణమన్నారురైతులే ఈ చక్కెర పరిశ్రమలలో ప్రధాన వాటాదారులని స్పష్టం చేసిన ఆయన, సెప్టెంబర్ నాటికి చెరుకు రైతుల బకాయిలన్నింటినీ చెల్లించాలని డిమాండ్ చేశారు. చెరుకు రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు, చక్కెర కర్మాగారాల మనుగడ కోసం వైసీపీ తరఫున క్షేత్రస్థాయిలో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి అమర్‌నాథ్ స్పష్టం చేశారు.చెరుకు రైతులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైఎస్సార్సీపీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయం చేయడం దండగ అన్న విధంగా చంద్రబాబు పాలనను నడిపిస్తున్నారన్నారు. ఈ రోజు (శుక్రవారం) విశాఖలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. చెరుకు రైతులను కూటమి సర్కార్ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని వారికి చెల్లించాల్సిన డబ్బులను సైతం చెల్లించడం లేదన్నారు.రాష్ట్రంలో ఉన్న ఆరు షుగర్ ఫ్యాక్టరీలు మూసివేసేలా చంద్రబాబు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఏటికొప్పాక, తాండవ, భీమసింగ్ ఫ్యాక్టరీలను మూసివేయడానికి చంద్రబాబు యత్నిస్తున్నాడని తెలిపారు. షుగర్ రైతులను ఆదుకుంటున్నట్లు నలుగురు మంత్రులతో కమిటీ వేసి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒక్క గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మాత్రమే సహకార రంగంలో నడుస్తుందని, గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి రూ. 30 కోట్లు విలువైన చెరుకు తోలారని ఇప్పటికీ రైతులకు బకాయిలు ఇవ్వలేదన్నారు.ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తామని చక్కెర పరిశ్రమల్లో రైతులే వాటాదారులని సెప్టెంబర్ నాటికి రైతులకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాని పేర్కొన్నారు. గతంలో ఇలాంటి ప్రతిపాదన వస్తే మేము వ్యతిరేకించామని. ప్రభుత్వం తీసుకొనే నిర్ణయాలు రైతుల నడ్డి విరుస్తున్నాయన్నారు. చెక్కర కర్మాగారం కోసం పోరాడెందుకు వైఎస్సార్సీపీ సిద్ధంగా ఉన్నట్లు మాజీ మంత్రి ప్రకటించారు.మానవ-ఏనుగుల సంఘర్షణ నివారణ పై కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం వల్ల, 2014 నుంచి ఏనుగుల రిజర్వుల సంఖ్య 26 నుంచి 33కు పెరిగిందని, అలాగే 150 ఏనుగుల కారిడార్లను గుర్తించి రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 132 నుంచి 142 వరకు అడవి ఏనుగులు ఉన్నాయని వెల్లడించారు. పలమనేరు, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా మారిన మానవ-ఏనుగుల సంఘర్షణను అరికట్టేందుకు కర్ణాటక ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా కర్ణాటక నుంచి నాలుగు కుంకీ ఏనుగులను తీసుకువచ్చి ముసలివాగు వద్ద ప్రత్యేక శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వీటి సహాయంతో 50కి పైగా ఆపరేషన్లు నిర్వహించి మానవ మరణాలను 70 శాతం వరకు తగ్గించగలిగామని స్పష్టం చేశారు.

# జీఆర్ఎంబీ అజెండా నుంచి తెలంగాణ వ్యతిరేక అంశాలు తొలగించాలి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రచారం చేస్తోందని నిలదీశారు. మరి గోదావరి జలాలను ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల ద్వారా గట్టిగా ఎత్తిపోయాలని అధికారులను ఎందుకు ఆదేశిస్తున్నారు? అని ప్రశ్నించారు. ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, దేవాదుల, సీతారామ వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడం, చెరువులను పునరుద్ధరించడం, భూగర్భ జలాలను పెంచడం, రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించడం.. ఇవన్నీ రికార్డు స్థాయి పంట సాగుకు కారణాలు కావా? అని హరీశ్‌రావు నిలదీశారు. మసిపూసి మారేడు కాయ చేసినంత మాత్రాన వాస్తవాలు దాగుతాయా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎల్లంపల్లి - మిడ్‌మానేరు కాళేశ్వరం వ్యవస్థలో కీలక భాగాలనే వాస్తవాన్ని ఎంత దాచిపెట్టినా చరిత్రను మార్చలేరని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ద్వారా ా~్రా, నిజాంసాగర్ పూర్తి ఆయకట్టు స్థిరీకరణకు బాటలు పడ్డాయనే వాస్తవాన్ని కూడా విస్మరించలేరని అన్నారు.

తెలంగాణకు శాపం..

వ్యవసాయం, సాగునీటి రంగాలపై కాంగ్రెస్ సర్కార్ చూపుతున్న నిర్లక్ష్యం యావత్ తెలంగాణకు శాపంగా మారిందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. గోదావరి, కృష్ణా జలాల కోసం మళ్లీ ఉద్యమాలు చేసే పరిస్థితిని కల్పిస్తున్నారని తెలిపారు. అబద్ధపు ప్రచారాలు, వ్యాసాలు, రీట్వీట్లతో రైతులను మభ్యపెట్టడం ఆపాలని హితవు పలికారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడేందుకు ఏపీ ప్రతిపాదించిన తెలంగాణ వ్యతిరేక అంశాలను జీఆర్ఎంబీ(+=వీడీ) అజెండా నుంచి తొలగించేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.అజెండా అంశాలు తొలగించకుండా ఈనెల 18వ తేదీన జరిగే సమావేశానికి హాజరైతే తాము చూస్తూ ఊరుకోమని హరీశ్‌రావు హెచ్చరించారు. తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ కోసం వేలాది మందితో జీఆర్ఎంబీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధమని హరీశ్‌రావు స్పష్టం చేశారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడారు. కుట్ర రాజకీయాలు చేస్తూ.. విరూపాక్షిని అరెస్ట్ చేయించారని.. చంద్రబాబు అధికార దుర్వినియోగం చేస్తున్నారంటూ నిలదీశారు. “అధికార దుర్వినియోగం ఏస్థాయిలో ఉందో విరూపాక్షి అక్రమ అరెస్టే ఉదాహరణ. ఏపీలో బాధితులే నిందితులవుతున్నారు. దాడికి గురైనవారిపైనే కేసులు పెడుతున్నారు. బాధితులకు ఎవరైనా అండగా నిలబడితే వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. ఇంటిని ధ్వంసం చేసి మరీ ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. చంద్రబాబు డైరెక్షన్‌లో వందల మంది పోలీసులు.. దొంగల మాదిరి విరూపాక్షి ఇంటి కిటికీలను ధ్వంసం చేశారు. తలుపులు పగలగొట్టి ఇంట్లోకి చొరబడ్డారు” అంటూ వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.“గంటల వ్యవధిలోనే ఎమ్మెల్యేపై 3 కేసులు పెట్టారు. ఒక కేసులో 34 మందిని ఇరికించారు. రెండో కేసులో మరో 14 మందిని చేర్చారు. మూడో కేసులో మరో 12 మందిని ఇరికించారు. మొత్తం 38 మందిని జైలుకు పంపారు” అని వైఎస్ జగన్ మండిపడ్డారు.రాష్ట్రంలో అధికార దుర్వినియోగం పతాకస్థాయికి చేరిందని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇందుకు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్ట్ ఒక ఉదాహరణ అని ఆయన ఎద్దేవా చేశారు. కర్నూలు జిల్లా జైలులో ఉన్న ఎమ్మెల్యే విరూపాక్షిని పరామర్శించిన సందర్భంగా జగన్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది. బాధితులపైనే పోలీసులు కేసు పెడుతున్నారని మండిపడ్డారు. “ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమంగా కేసులు పెట్టారు. ఎమ్మెల్యే అయినా అర్ధరాత్రి పూట కూడా అరెస్ట్ చేస్తున్నారు. ఇళ్లులు ధ్వంసం చేసి మరీ జైల్లో పెడుతున్నారు.” అని జగన్ ఆరోపించారు.

# ఆగస్టు చివరి నాటికి ఆ ప్రాజెక్టుల లెఫ్ట్ మెయిన్ కెనాళ్లు ప్రారంభం

రెండు తెలుగు రాష్ట్రా లకు జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సమావేశాలు కీలకమని నిమ్మల పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణకు 66:34 నిష్పత్తిలో నీటి పంపకాలు జరగాలని చెప్పారు. ఏపీ తరఫున అభ్యంతరాలను జీఆర్ ఎమ్‌బీ తెలిపామని నిమ్మల స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాలు వ్యవహరించాలన్నారు. గోదావరి -కావేరి అనుసంధానంపై కేంద్రం ప్రత్యామ్నా యాలను పరిశీలించారని మంత్రి నిమ్మల రామానాయుడు సూచించారు. అమరావతి: ఆగస్టు నెలాఖరులోగా వెలిగొండ, పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాళ్లను ప్రారంభించి నీరందిస్తామని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ నెల 17 నుంచి 24వ తేదీ వరకు వెలిగొండ నిర్వాసితులకు పెండింగ్ పరిహారం రూ.600 కోట్లు చెల్లిస్తామని వెల్లడించారు. గొడ్డలి పార్టీ ఐదేళ్లపాటు విధ్వంసం చేసిన ఇరిగేషన్ రంగానికి ప్రస్తుతం పునర్జీవం పోస్తూ ముందుకెళ్తున్నామని మంత్రి పేర్కొన్నారు.పోలవరం ప్రాజెక్టులో 77 శాతం పనులు పూర్తయ్యాయని, ఆ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగానూ తీర్చిదిద్దుతామని మంత్రి నిమ్మల చెప్పారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు రివర్ బేస్డ్ పర్యాటకాన్ని అభివృద్ధి చేయాలన్నది సీఎం చంద్రబాబు ఆలోచన అని తెలిపారు. పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ నీటిని ఈ నెలాఖరులోగా అనకాపల్లికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కెనాల్ ద్వారా ఉత్తరాంధ్రకు పుష్కలంగా నీరందుతుందని మంత్రి భరోసా ఇచ్చారు. డేటా సెంటర్లు, ఇతర పారిశ్రామిక అవసరాలకు మూడు టీఎంసీల నీటిని లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా అందిస్తే సరిపోతుందని తెలిపారు.రానున్న రోజుల్లోనూ ప్రాధాన్యంగా భావిస్తున్న 36 ప్రాజెక్టులను షెడ్యూల్ ప్రకారం పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తాగునీటికి మాత్రమే తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.టి. హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి నేడు ఓ లేఖ రాశారు. ఆగస్టు 17, 21 తేదీల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీజీఐఐసీ) నిర్వహించ తలపెట్టిన వేలాన్ని తీవ్రంగా ఖండిం చారు.గతంలో ప్రభుత్వ భూములను పూర్వీకులు అందించిన జాతీయ సంపదగా అభివర్ణిస్తూ ఉద్వేగభరిత ప్రసంగాలు చేసిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాక అవే భూములను అమ్మకానికి పెట్టారంటూ హరీశ్ రావు వ్యాఖ్యానించారు. గచ్చిబౌలి, లగచర్ల, మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ యూనివర్సిటీ పరిసరాలు, రాయదుర్గం వంటి ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను అమ్మేయడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పర్యావరణ భూముల నుంచి రాయదుర్గంలోని వారసత్వ రాతి ప్రదేశాల వరకు తెలంగాణ విలువైన ప్రజా ఆస్తులకు ప్రమాదం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

పార్టీలకు అతీతంగా ఉద్యమానికి కదిలిన వాల్మీకి సోదరులు





**ప్యాపిలి, ఆగస్టు 14 (సీమ కిరణం న్యూస్):** వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తు ప్యాపిలి మండల వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా వాల్మీకి సోదరులు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను చాటుకున్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విషయంలో కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించి న్యాయం చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఎస్టీ హోదా సాధించే వరకు పార్టీలకు అతీతంగా ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భారీ సంఖ్యలో ర్యాలీ, ధర్నా కార్యక్రమానికి తరలివచ్చిన వాల్మీకి సోదరులకు ప్యాపిలి మండల వాల్మీకి సంఘం నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి సమాజం హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరూ ఇదే ఐక్యతను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పులికొండన్న, ప్రధాన కార్యదర్శి లాలుస్వామి, రాష్ట్ర కార్యదర్శి జయరాం, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, తొప్పేల శ్రీనివాసులు, బాలరంగయ్య, బంగి నాగరాజు, కొండయ్య, రామాంజి, వెంకటేష్, నాగరాజు, చిన్నకేశవులు రాజు అనుమప్ప, ఉగ్ర నరసింహ,రంగనాయకులు, ముఖ్య నాయకులు, వాల్మీకి సోదరులు పాల్గొన్నారు

## అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

ఎంపీపీ గోకుల్ లక్ష్మి






**ప్యాపిలి, ఆగస్టు 14 (సీమ కిరణం న్యూస్):** మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ గోకుల్ లక్ష్మి అన్నారు. ప్యాపిలి మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎంపీపీ గోకుల్ లక్ష్మి అధ్యక్షతన, ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సాధారణ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని ఎంపీపీ గోకుల్ లక్ష్మి సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. మండల అభివృద్ధికి సంబంధించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో శ్రీ శ్రీనివాస తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దిలీప్ చక్రవర్తి, ఎంపీటీసీలు మండల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాలతో ఘనంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ





**ప్యాపిలి, ఆగస్టు 14 (సీమ కిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ పతాకాలతో 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీని ఘనంగా నిర్వహించారు. సుమారు 200 మంది విద్యార్థులు జాతీయ పతాకాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, విద్యార్థులు దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ ఆర్టీసీ బస్టాండ్, గ్రామ పంచాయతీ కార్యాలయం, బాలుర పాఠశాల, చిల్లకట్ట, గాంధీ విగ్రహం మీదుగా కొనసాగి తిరిగి కళాశాలకు చేరుకుంది. విద్యార్థులు దేశభక్తి నినాదాలు చేస్తూ జాతీయ సమైక్యత సందేశాన్ని చాటారు. కార్యక్రమంలో సీఐ వెంకటరామిరెడ్డి, సీఐ ఇంతియాజ్ భాషా, ఎన్ఎస్ఎస్ పీవో నవీన పాటి, అధ్యాపకులు ముస్తాక్, మద్దిలేటి, వెంకటరమణ, మురళీమోహన్ గౌడ్, ఓబులేసు, శంకరయ్య, వెంకటేశ్వర్లు, సురేష్, వన్నూర్‌తో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## మొక్కలను నాటడమే కాదు.. వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

పర్యావరణాన్ని కాపాడితేనే భవిష్యత్ తరాలను కాపాడినట్లే

కర్నూలు అర్బన్ తహసీల్దార్ రవి కుమార్

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని వృక్షారోపణ కార్యక్రమం




**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 14 , (సీమకిరణం న్యూస్ ):** మొక్కలను నాటడమే కాదు.. వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కర్నూలు అర్బన్ తహసీల్దార్ రవి కుమార్ తెలిపారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం కర్నూలులో వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించారు. కర్నూలు రూరల్ తహసీల్దార్ కార్యాలయంతో పాటు జిల్లా పరిషత్, కలెక్టర్ కార్యాలయ ప్రాంగణాల్లో అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియంవద, కర్నూలు అర్బన్ తహసీల్దార్ రవి కుమార్, కర్నూలు రూరల్ తహసీల్దార్ రమేష్ బాబు పాల్గొని మొక్కలు నాటారు. కర్నూలు అర్బన్ తహసీల్దార్ రవి కుమార్ తో పాటు కర్నూలు రూరల్ తహసీల్దార్ రమేష్ బాబు మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అధికారులు సూచించారు. పచ్చదనం పెంపుతో పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష



**డోన్ టౌన్, ఆగస్టు 14,(సీమ కిరణం న్యూస్):** డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎస్ . నూరుల్లా రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు రూరల్ సీఐ రాకేష్, ఎస్సై మమత తెలిపారు. స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో నమోదైన డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసులో తాటి మాను కొత్తూరు గ్రామం ఆర్. శేఖర్ అనే వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష. మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరమని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల డ్రైవర్ ప్రాణాలతో పాటు అమాయక ప్రజల ప్రాణాలు కూడ ప్రమాదంలోకి పడతాయని, ఎవరు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు వారిపై తక్షణమే కేసులు నమోదు చేసి, కోర్టు ముందు హాజరుపరుస్తామని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనం నడపడం వలన భారీ జరిమానాలు, జైలు శిక్ష తప్పవని హెచ్చరించారు.. రోడ్డు ప్రమాదాలు పెరగకుండా ఉండాలంటే ప్రజలందరూ చట్టాన్ని కచ్చితంగా పాటించాలి. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే వారి పై డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకడుగు వేయరు. ప్రజలందరూ తమ ప్రాణాల రక్షణ కోసం, ఇతరుల ప్రాణాల రక్షణ కోసం మద్యం సేవించి వాహనాలు నడపరాదని డోన్ రూరల్ పోలీస్ స్టేషన్ వారు హెచ్చరించారు.

# మాయమాటలు నమ్మవద్దు.. జీవితాలను నాశనం చేసుకోవద్దు

దిశా పోలీస్ స్టేషన్ డిఎస్పి వేమారెడ్డి

ఘనంగా ఎస్ వి న్ నోవా 2కే26 ఫ్రెషర్స్ డే






**నెల్లూరు,ఆగస్టు 14, (సీమకిరణం న్యూస్) :** సోషల్ మీడియా మాయలో పడి మోసపోవద్దని,సోషల్ మీడియాలో పడితే జీవితం నాశనం అవుతుందని, విద్యార్థులందరూ సరైన మార్గాన్ని ఎంచుకొని.. తమ లక్ష్యాలను చేరుకునే దిశగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని నెల్లూరు దిశ పోలీస్ స్టేషన్ డిఎస్పి వేమారెడ్డి పేర్కొన్నారు.ఎస్ వి ఎన్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్స్,ఎస్ వి న్ నోవా 2కే26 ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నెల్లూరు నగరంలోని ఎన్జీవో హోమ్ లో ఘనంగా నిర్వహించారు.ఈ ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు దిశ పోలీస్ స్టేషన్ డి.ఎస్.పి కె వేమారెడ్డి పాల్గొని.. ఎస్ వి ఎన్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ బి వెంకటేశ్వర్లు,సీఈవో రవితేజ,డైరెక్టర్లు నరేంద్రారెడ్డి,గురవయ్య, జనరల్ మేనేజర్ శివ, డీన్ శ్రీధర్,నెల్లూరు బ్రాంచ్ ప్రిన్సిపల్ నాగరాజు, గూడూరు బ్రాంచ్ మేనేజర్ మునిశేఖర్, పొదలకూరు బ్రాంచ్ మేనేజర్ రమణయ్య లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి.. ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డీఎస్పీ వేమారెడ్డికి శాలువాతో ఘనంగా సత్కరించి.. పుష్పగుచ్ఛం, మెమొంటో అందజేసి.. స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా దిశా పోలీస్ స్టేషన్ డిఎస్పి వేమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి ఎదిగే దిశ ఇంటర్మీడియట్ అని, క్రమశిక్షణ పాటు పట్టుదలతో చదివి,చదువు చెప్పిన అధ్యాపకులకు, తమ తల్లిదండ్రులకు మంచి తెచ్చుకోవాలన్నారు. అనంతరం ఎస్ వి ఎన్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్ వి ఎన్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్స్,ఎస్ వి న్ నోవా 2కే26 ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నెల్లూరు నగరంలోని ఎన్జీవో హోమ్ లో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు.ఈ ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెల్లూరు దిశ పోలీస్ స్టేషన్ కె వేమారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం





**డోన్ టౌన్, ఆగస్టు 14,(సీమ కిరణం న్యూస్):** కూటమి ప్రభుత్వం 2 ఏళ్లు పూర్తయిన సందర్భంగా డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి 25 వ వార్డులో డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమానంగా ముందుకు తీసుకెళ్తొందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో పేదలు, రైతులు, మహిళలు, యువత, వృద్ధుల సంక్షేమానికి అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రానున్న రోజుల్లో కూడా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు.

## డోన్ లో తిరంగా ర్యాలీ







**డోన్ టౌన్, ఆగస్టు 14,(సీమ కిరణం న్యూస్):** భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ సుధా సీ.బీ.ఎస్.ఇ పాఠశాల చైర్మన్ సుదర్శన్, మండల ఉప విద్యాధికారి రఘునాయక్ , ప్రధానోపాధ్యాయులు ఎం డి .ధోని ఆధ్వర్యంలో ఎన్. సి. సి విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు శుక్రవారం "హర్ ఘర్ తిరంగా" ర్యాలీలో జాతీయ జెండాలను చేతబూని,భారత్ మాతాకీ జై, స్వతంత్రభారత్ కు జై వంటి నినాదాలతో ప్రజల్లో దేశభక్తి భావాన్ని చాటారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో పాల్గొనడం ర్యాలీకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాలను విద్యార్థులు గుర్తుంచుకోవాలని, దేశ సమైక్యత, క్రమశిక్షణ, బాధ్యతాయుత పౌరసత్వం వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ ర్యాలీ ద్వారా దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య విలువలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎన్. సి. సి విద్యార్థులు, వ్యాయామ ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి నుండి టిడిపిలోకి చేరికలు



**ప్యాపిలి, ఆగస్టు 14 (సీమ కిరణం న్యూస్):** మండల పరిధిలోని రామకృష్ణాపురం, బురుగల గ్రామాలకు చెందిన దాదాపు 70 కుటుంబాలు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం కల్పిస్తామని, టీడీపీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## డోన్ మున్సిపల్ ప్రాంగణంలో మొక్కలు నాటి కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, ఆగస్టు 14,(సీమ కిరణం న్యూస్):** 80 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా డోన్ మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో నరసింహులు మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కలు నాటి కార్యక్రమానికి ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని, చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా పరిరక్షణ పై ప్రజలు అవగాహన పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు. నేటి మొక్క రేపటి తరాలకు స్వచ్ఛమైన జీవనానికి పునాది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

-కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**నెల్లూరు,ఆగస్టు 14, (సీమకిరణం న్యూస్ ):** కోవూరు నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించి, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యేకి వివరించి వినతిపత్రాలను సమర్పించారు.ప్రతి వినతిని ఓపికగా విన్న ఎమ్మెల్యే, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ప్రజల సమస్యలను వినడం మాత్రమే కాకుండా,వాటి పరిష్కారం కోసం అధికార యంత్రాంగంతో సమన్వయం చేస్తూ ముందుకు సాగుతామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు.

## ఈ నెల 17న పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 14 (సీమకిరణం న్యూస్):** కర్నూలు నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ నెల 17వ తేదీన తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. అశోక్‌నగర్ వద్ద ఉన్న 42.70 ఎంఎల్‌డీ నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో సోమవారం ఆయా ప్రాంతాలకు నీటి సరఫరా నిలిచిపోనుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటరమణ కాలనీ, బాలాజీనగర్, మమతానగర్, ఏ.క్యాంపు, జోహరాపురం, గణేష్‌నగర్, నాలుగో తరగతి ఉద్యోగుల కాలనీ, జంపాల అపార్ట్‌మెంట్ లైన్, పార్వతీ అపార్ట్‌మెంట్ లైన్, టీచర్స్ కాలనీ, మదర్‌ల్యాండ్ లైన్, సాయి వైభవ్ కాలనీ, లక్ష్మీ టౌన్‌షిప్, సోమిశెట్టి నగర్, హోసన్నా మండి లైన్, రామ్‌నగర్, చంద్రశేఖర్ నగర్, ఆంజనేయస్వామి టెంపుల్ లైన్, వెంకటాద్రి నగర్, జయరాం నగర్, శేషాద్రి నగర్, ధనలక్ష్మి నగర్, బృందావన్ నగర్, సనత్ నగర్, పోస్టల్ కాలనీ, వాసవి నగర్, బి.టి.ఆర్. నగర్, టెలికాం నగర్, సిండికేట్ బ్యాంక్ కాలనీ, విజయపురి కాలనీ, ఎన్‌జీఓ కాలనీ, మౌలాలి మోగా సిటీ, అరవింద నగర్, కళావతి నగర్, శారద నగర్, చిన్న సుంకన్న కాలనీ, రామకృష్ణ నగర్, ఉద్యోగ నగర్, రామచంద్ర నగర్, వివేక్ నగర్, గీతా నగర్, గోపీ నగర్, ఎల్.వెంకయ్య నగర్, గురుద్వారా నగర్, సంపత్ నగర్, డిమార్ట్ బ్యాక్‌సైడ్ లైన్, గోవర్ధన్ నగర్, గంగావతి నగర్, పోలీస్ కాలనీ, ముజఫర్ నగర్, ఎంవంతమ్మ నగర్, మాదిరాజు నగర్, భరత్ నగర్, ఉమాశంకర్ నగర్, ఉమామహేశ్వరి నగర్, శశిర్ నగర్, సవారి టౌన్, మంగళగిరి, గట్టయ్య నగర్, పద్మావతి నగర్, వెంకటేష్ నగర్ తదితర ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలు ముందుగానే అవసరమైనంత నీటిని నిల్వ చేసుకోవాలని కమిషనర్ సూచించారు. నీటిని పొదుపుగా వినియోగిస్తూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## పంద్రాగస్టు పండుగకు సర్వం సిద్ధం

-ముస్తాబైన పోలీస్ పరేడ్ మైదానం

-విద్యుత్ దీప కాంతులతో మెరిసిపోతున్న కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలు


-జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి నారాయణ





**నెల్లూరు,ఆగస్టు 14, (సీమకిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధమైంది.శనివారం పోలీస్ పరేడ్ మైదానంలో జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.అలాగే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు అద్దం పడుతూ శకటాలను ప్రదర్శించనున్నారు.విశిష్ట సేవలు అందించిన ప్రభుత్వ ఉద్యోగులు,సిబ్బందికి మంత్రి నారాయణ చేతుల మీదుగా పురస్కారాలు అందించనున్నారు. వీఐపీలు,అవార్డు గ్రహీతలు,మీడియా, విద్యార్థులు కూర్చునేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం ఉదయం 9 గంటలకు మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు.తదుపరి విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు. స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని కలెక్టరేట్ తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి.విద్యుత్ శాఖ,అగ్నిమాపక శాఖల అధికారులు అన్ని ముందస్తు చర్యలు చేపట్టారు.నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తాగునీరు, శానిటేషన్,మరుగుదొడ్ల ఏర్పాట్లను పూర్తి చేశారు.ఏ ఒక్కరికి కూడా ఇబ్బందులు లేకుండా వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆధ్వర్యంలో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

## బెస్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కమలాకర్ రావు ఎంపిక



**డోన్, ఆగస్టు 14 (సీమకిరణం న్యూస్):** విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులను ప్రోత్సహించే క్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో డోన్ డివిజన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న కమలాకర్ రావును బెస్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అవార్డుకు ఎంపిక చేసినట్లు విద్యుత్ ఉద్యోగులు తెలిపారు. ఈ అవార్డును అందుకునేందుకు కమలాకర్ రావు తిరుపతికి బయలుదేరి వెళ్లారు. ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో బెస్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఎంపిక కావడం పట్ల విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. కమలాకర్ రావు తన విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని ఉద్యోగులు పేర్కొన్నారు. ఆయనకు ప్రతిష్ఠాత్మక అవార్డు లభించడం తమకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా కమలాకర్ రావుకు విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ద

## హర్ ఘర్ తిరంగా .. ప్రతి గుండెలో దేశభక్తి

-ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**నెల్లూరు, ఆగస్టు 14, (సీమకిరణం న్యూస్):** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 12వ తేదీ నుంచి నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తమ నివాసం, కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా తిరంగా యాత్రలు నిర్వహించి,ప్రజలకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు.ప్రజలతో కలిసి దేశభక్తి స్ఫూర్తిని చాటేలా కార్యక్రమాలను నిర్వహించారు.

# మార్కెట్లకు ఫెడ్ గుబులు



## అమ్మకాల ఒత్తిడిలో మదుపరులు
## 81వేల దిగువకు సెన్సెక్స్
## 1,064 పాయింట్లు డౌన్
## 332 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ

దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ వరుస నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ ద్రవ్యసమీక్ష నేపథ్యంలో మదుపరులు ఆచితూచి స్పందిస్తున్నారు. అయితే మెజారిటీ ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ వైపే మొగ్గు చూపుతున్నారు. దీంతో మంగళవారం సూచీలకు భారీ నష్టాలు తప్పలేదు. బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,064.12 పాయింట్లు లేదా 1.30 శాతం క్షీణించి 81వేల మార్కుకు దిగువన 80,684.45 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 1,136.37 పాయింట్లు పతనమైంది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 332.25 పాయింట్లు లేదా 1.35 శాతం పడిపోయి 24,336 వద్ద నిలిచింది. సోమవారం కూడా సెన్సెక్స్ 384.55 పాయింట్లు, నిఫ్టీ 100.05 పాయింట్లు దిగజారిన విషయం తెలిసిందే.

### ఊగిసలాటలో...

క్రయవిక్రయాల నడుమ మదుపరులు ఊగిసలాటకు లోనయ్యారు. దీని వెనుకున్న కారణాలను విశ్లేషిస్తే.. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ జపాన్, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లు ద్రవ్యసమీక్షలు చేసి వడ్డీరేట్లపై నిర్ణయాలను ప్రకటించబోతున్నాయి. దీంతో స్టాక్, బాండ్ మార్కెట్లతోపాటు పెట్టుబడి తీరుతెన్నులు ప్రభావితం కానున్నాయి. గతంలో వడ్డీరేట్లను తగ్గించినప్పటికీ.. ద్రవ్యోల్బణం అదుపే లక్ష్యంగా ఇకపై వడ్డీరేట్లను ఫెడ్ రిజర్వ్ పెంచవచ్చన్న అంచనాలు మదుపరులను భయపెడుతున్నాయి. కాగా, జపాన్, ఇంగ్లాండ్ బ్యాంకులు ఇప్పుడున్న వడ్డీరేట్లనే కొనసాగించే వీలుందంటున్నారు. మరోవైపు భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపరులు అదేపనిగా పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండటం, అంతర్జాతీయంగా మెజారిటీ స్టాక్ మార్కెట్లు నష్టాల్లోనే కదలాడటం కూడా దెబ్బతీసింది. ఉదయం ఆరంభం నుంచే మార్కెట్లు నష్టాల్లో కదలాడాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ వంటి ప్రధాన షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. టెలికం సూచీ అత్యధికంగా 2.18 శాతం పడిపోయింది.

### 5 లక్షల కోట్లు ఆవిరి...

స్టాక్ మార్కెట్ నష్టాలతో ఈ ఒక్కరోజే లక్షల కోట్ల రూపాయల్లో దేశ, విదేశీ మదుపరుల సంపద హరించుకుపోయింది. బీఎస్ఈ నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.4,92,644.06 కోట్లు తగ్గి రూ.4,55, 13,913.24 కోట్లకు క్షీణించింది. రెండు రోజుల్లో సుమారు 6 లక్షల కోట్లు ఆవిరైంది.

### నష్టాలకు ప్రధాన కారణాలు

**సెంట్రల్ బ్యాంకుల ద్రవ్యసమీక్ష నిర్ణయాలపై భయాలు**

**లాభాల స్వీకరణలో మదుపరులు**

**తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు**

**అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూలతలు**

**ప్రధాన షేర్లలో అమ్మకాల ఒత్తిడి**

# అంబుజాలోకి సంఘీ, పెన్నా

## విలీనం చేయనున్న అదానీ గ్రూప్
## ఏకం కానున్న సిమెంట్ తయారీ సంస్థలు

అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్‌లో సంఘీ ఇండస్ట్రీస్, పెన్నా సిమెంట్ విలీనం కానున్నాయి. గత ఏడాది డిసెంబర్‌లో సంఘీ, ఈ ఏడాది ఆగస్టులో పెన్నాలను గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సొంతం చేసుకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సిమెంట్ తయారీ కార్యకలాపాలను ఒక్కచోటికి చేర్చాలని గ్రూప్ భావిస్తున్నది. ఇందులో భాగంగానే ఈ మూడు సిమెంట్ తయారీ సంస్థలను కలిపేయాలన్న నిర్ణయానికి వచ్చింది. షేర్‌హోల్డర్లు, రెగ్యులేటర్ల అనుమతుల దృష్ట్యా 9 నుంచి 12 నెలల్లో ఈ విలీన ప్రక్రియ పూర్తికాగలదన్న ఆశాభావాన్ని అదానీ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.

### విలీనం ఇలా..

ప్రస్తుతం అంబుజా సిమెంట్స్‌కు సౌరాష్ట్ర కేంద్రంగా నడుస్తున్న సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఎస్ఐఎల్), ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పీసీఐఎల్)లు అనుబంధ సంస్థలుగా ఉన్నాయి. దీంతో వీటిని తమలో విలీనం చేసుకునేందుకు వేర్వేరు పథకాలను ప్రకటించనున్నామని అంబుజా వర్గాలు చెప్తున్నాయి. తాజాగా జరిగిన సమావేశంలో అంబుజా సిమెంట్ బోర్డు కూడా ఈ స్కీములకు ఆమోదం తెలిపింది. కాగా, సంఘీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో అంబుజాకు 58.08 శాతం వాటా ఉన్నది. దీని ప్రకారం అర్హులైన సంఘీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ 100 ఎస్ఐఎల్ ఈక్విటీ షేర్లకుగాను.. రూ.2 ముఖ విలువ కలిగిన 12 ఈక్విటీ షేర్లను అంబుజా జారీ చేయనున్నది. అలాగే పెన్నా ఈక్విటీ షేర్‌హోల్డర్లకు రూ.10 ముఖ విలువ కలిగిన ప్రతీ ఫుల్లీ పెయిడ్-అప్ ఈక్విటీ షేర్‌కు రూ.321.50 చొప్పున అంబుజా చెల్లించనున్నది.

### గట్టి పోటీ...

సంఘీ, పెన్నాల విలీనంతో ఆదిత్యా బిర్లా గ్రూప్‌నకు చెందిన అల్ట్రాటెక్ సిమెంట్‌కు మార్కెట్‌లో ఉత్పత్తి, అమ్మకాలు, కార్యకలాపాల దృష్ట్యా గట్టి పోటీని ఇవ్వడానికి వీలవుతుందని కూడా అదానీ గ్రూప్ యోచిస్తున్నది. కాగా, 2022 సెప్టెంబర్‌లో అదానీ గ్రూప్ దాదాపు రూ.51,000 కోట్లతో అంబుజా సిమెంట్స్‌ను కొన్న సంగతి విదితమే. ఇక ఏసీసీ లిమిటెడ్‌లో అంబుజా సిమెంట్స్‌కు 51 శాతం వాటా ఉన్నది. రూ.31,000 కోట్లతో మరో 26 శాతం అదనపు వాటానూ కొనేందుకు సిద్ధమయ్యారు.



# బంగారం ఆభరణాల వాడకం బాగానే పెరుగుతోంది ఇక్రా అంచనా

బంగారం అంటే మహిళలకు ఎంతో మక్కువ. ప్రతి ఒక్కరూ పండుగలు, కుటుంబ శుభకార్యాలకు బంగారం కొనుగోలు చేయాలని తలపోస్తారు. సాధ్యం కాకుంటే ఉన్న బంగారం ఆభరణాలే ధరిస్తారు. కానీ, కొనేండ్లుగా బంగారం ఆభరణాల వినియోగం క్రమంగా వృద్ధి చెందుతోంది. దీనికి తోడు దేశీయంగా బంగారం దిగుమతిపై సుంకాల తగ్గింపు.. అంతర్జాతీయ మార్కెట్లతోపాటు దేశీయంగా బంగారం ధరల్లో ఒడిదొడుకులు.. వినియోగదారుడి సెంటిమెంట్ బలోపేతం.. పెండ్లిండ్లూ పండుగల సీజన్ల నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో బంగారం ఆభరణాల వినియోగం 14-18 శాతం పెరుగుతుందని ప్రముఖ రేటింగ్ సంస్థ 'ఇక్రా' అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో బంగారం ఆభరణాల వినియోగం 18 శాతం వృద్ధి నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ద్వితీయ త్రైమాసికంలో బంగారం కడ్డీలు, బంగారం నాణెల కొనుగోళ్లు పెరిగాయి. 2024 జూలైలో బంగారం దిగుమతిపై సుంకం 900 బేసిక్ పాయింట్లు తగ్గించడం, దరిమిలా కొంతకాలం బంగారం ధరల్లో సర్దుబాట్లు నమోదయ్యాయి. సాధారణంగా ప్రతి ఆర్థిక సంవత్సరంలో ద్వితీయ త్రైమాసికంలో బంగారం ఆభరణాల కొనుగోళ్లు బలహీనంగా ఉంటాయి. కానీ, సుంకాల తగ్గింపుతోపాటు నైరుతి రుతుపవనాల్లో వర్షాలు కురవడం, పవిత్ర దినాలు, పెండ్లిండ్ల సీజన్ నేపథ్యంలో బంగారం ఆభరణాలకు గిరాకీ పెరిగింది. సంఘటిత మార్కెట్లో సానుకూల వాతావరణం నెలకొంది. ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి నగరాల్లో స్టోర్ల ఏర్పాటుకు వివిధ జ్యువెల్లరీ సంస్థలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలోనూ పవిత్ర దినాలు ఎక్కువగా ఉండటం వల్ల బ్రాండెడ్ బంగారం ఆభరణాలకు గిరాకీ పెరుగుతున్నదని ఇక్రా తెలిపింది. జూలైలో దిగుమతి సుంకాలు తగ్గింపు, నవంబర్ నెలలో అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత స్వల్పకాలం బంగారం ధరల్లో సర్దుబాటు నెలకొంది. గత ఏడు త్రైమాసికాలుగా బంగారం ధరలు పెరుగుతూ వస్తున్నాయి. గ్లోబల్ ఆర్థిక రంగాల్లో ఒడిదొడుకులు, భౌగోళిక ఉద్రిక్తతలతో బంగారంపై ఇన్వెస్టర్ల పెట్టుబడులు పెరిగిపోతున్నాయి.

# స్టాక్ మార్కెట్లు క్రాష్ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు క్రాష్ అయ్యాయి. సెన్సెక్స్ వెయ్యి పాయింట్లకుపైగా పతనం కాగా.. నిఫ్టీ 330 పాయింట్లకుపైగా దిగజారింది. రూపాయి పతనం, అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లపై నిర్ణయం ప్రకటించనున్న నేపథ్యంలో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరించారు. ఈ క్రమంలో స్టాక్ అమ్మకాల నేపథ్యంలో ఒక్కసారిగా కుదేలయ్యాయి. మంగళవారం సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 81,511.81 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇక మళ్లీ ఏ దశలోనూ కోలుకోలేదు. ఇంట్రాడేలో 81,613.64 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,612.20 పడిపోయింది. చివరకు 1,064.12 పాయింట్లు పతనమై.. 80,684.45 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 332.25 పాయింట్ల నష్టపోయి.. 24,336.00 వద్ద స్థిరపడింది. మార్కెట్‌లో దాదాపు 1,497 షేర్లు పురోగమించగా.. 2,360 షేర్లు పతనమయ్యాయి. మరో 85 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్, హీరో మోటోకార్ప్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ టాప్ లూజర్‌గా నిలిచాయి. కేవలం సిప్లా మాత్రమే లాభపడింది. ఆటో, బ్యాంక్, ఎనర్జీ, మెటల్, ఆయిల్, గ్యాస్ షేర్లు శాతం చొప్పున పతనం కాగా.. అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. బీఎస్ఈలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.5 శాతం పడిపోయాయి.



# మువ్వన్నెల మయమైన బుచ్చి.. ఘనంగా తిరంగా యాత్ర

-తిరంగా యాత్రలో పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**బుచ్చిరెడ్డిపాలెం,ఆగస్టు 14, (సీమకిరణం న్యూస్):** హర్ ఘర్ తిరంగా వారోత్సవాల్లో భాగంగా బుచ్చిరెడ్డిపాళెంలో చేపట్టిన తిరంగా యాత్రలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. భావి భారత పౌరులు,దేశ భవిష్యత్తు అయిన విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. విద్యార్థులు దేశభక్తిని మనసులో ఉంచుకుని, మంచి లక్ష్యాన్ని ముందుంచుకుని కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులను,దేశాన్ని మరచిపోని వారు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని చెప్పారు. దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని తీసుకుని, విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికీ అందుబాటులో "ఎస్ ఆర్ఆర్ గెస్ట్ ఇన్"

-ఎస్ ఆర్ఆర్ గెస్ట్ ఇన్ ని ప్రారంభించిన రాజ్యసభ సభ్యులు రామకృష్ణ



**నెల్లూరు,ఆగస్టు 14, (సీమకిరణం న్యూస్):** నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్ లో ఉన్న మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణ మండపంలో నూతన శ్రీ రాజరాజేశ్వరి గెస్ట్ ఇన్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా భాష్యం గ్రూప్ ఆఫ్ అధినేత, రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణ పాల్గొని.. ఎస్ ఆర్ఆర్ గెస్ట్ ఇన్ అధినేతలు సిద్ది శేషయ్య, చైతన్య,బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా నూతన ఎస్ ఆర్ఆర్ గెస్ట్ ఇన్ ని ప్రారంభించారు.ఈ ఎస్ ఆర్ఆర్ గెస్ట్ ఇన్ ని ప్రారంభానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు భాష్యం రామకృష్ణకు శాలువాలతో ఘనంగా సత్కరించి.. పుష్ప గుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎస్ ఆర్ఆర్ గెస్ట్ ఇన్ అధినేతలు సిద్ది శేషయ్య,చైతన్య మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ రోడ్ లో ఉన్న మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణ మండపంలో నూతన శ్రీ రాజరాజేశ్వరి గెస్ట్ ఇన్ ప్రారంభించడం జరిగిందన్నారు.అందరికీ అందుబాటులో ఉండే విధంగా విశాలమైన రూములు ఉన్నాయని, సరసమైన ధరలకే అందిస్తున్నామన్నారు.ఈ అవకాశాన్ని దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు,నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మాజీ రాష్ట్ర మీట్ కార్పొరేషన్ శ్రీరాములు ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి బుగ్గన



**డోన్ టౌన్, ఆగస్టు 14,(సీమ కిరణం న్యూస్):** గత పది రోజుల క్రిందట రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు ను రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథరెడ్డి శుక్రవారం పరామర్శించారు, కర్నూల్ లోని శ్రీ చక్ర ఆసుపత్రి లో శ్రీరాములు కి ఆపరేషన్ చేశారు.ఆపరేషన్ సక్సెస్,ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో పలువురు వైయస్సార్సీపి నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కల్లూరు ఎమ్మార్వో ఆంజనేయులు



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 14 (సీమకిరణం న్యూస్):** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్లూరు ఎమ్మార్వో ఆంజనేయులు ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యత, సోదరభావంతో ముందుకు సాగుతూ దేశ సమగ్రాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఎమ్మార్వో ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటా జాతీయ స్ఫూర్తి వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# విజయవాడ హైకోర్టులో ఎన్రోల్మెంట్ పూర్తి చేసుకున్న యువ న్యాయవాది షేక్ మహబూబ్ బాష

న్యాయవృత్తిపై మక్కువతో న్యాయవాదిగా రాణించారు..



**వెల్దుర్తి,ఆగస్టు 14 (సీమకిరణం న్యూస్ ):** వెల్దుర్తి మండలంలోని రామళ్లకోట గ్రామానికి చెందిన దుబాయ్ భాష కుమారుడు షేక్ మహబూబ్ బాష న్యాయవాది వృత్తిపై మక్కువతో న్యాయవాదిగా రాణించారు. ఈనెల 8న విజయవాడ హైకోర్టులో ఎన్రోల్మెంట్ పూర్తి చేసుకుని లా పట్టాను సాధించారు. దీంతో న్యాయవాది షేక్మహబూబ్ బాషను కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు. అదేవిధంగా డోన్ బార్ అసోసియేషన్ లో సైతం సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాది మహబూబ్ భాష మాట్లాడుతూ నిరుపేదలకు సంబంధించి న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉన్నా తాను వారి పక్షాన నిలబడతానన్నారు. వారికి న్యాయం జరిగే వరకూ న్యాయపోరాటం చేస్తానన్నారు

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కర్నూలు అర్బన్ ఎమ్మార్వో రవికుమార్



**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 14 (సీమకిరణం న్యూస్):** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు అర్బన్ ఎమ్మార్వో రవికుమార్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఐక్యత, సోదరభావంతో ముందుకు సాగుతూ దేశ సమగ్రాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని రవికుమార్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటా జాతీయ స్ఫూర్తి వెల్లివిరియాలని కోరుకుంటూ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎస్.కే. నజీర్




**కర్నూలు ప్రతినిధి, ఆగస్టు 14, (సీమకిరణం న్యూస్):** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని సీమకిరణం తెలుగు దినపత్రిక, మహాజ్యోతి తెలుగు దినపత్రికల ఎడిటర్ ఎస్.కే. నజీర్ దేశ ప్రజలకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయాలు, స్ఫూర్తితో దేశ అభివృద్ధి, సమాజ సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆకాంక్షించారు. దేశ ఐక్యత, సమగ్రత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ అభివృద్ధి పథంలో భారతదేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీమకిరణం, మహాజ్యోతి తెలుగు దినపత్రికల పాఠకులు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు, ప్రజలకు ఎస్.కే. నజీర్ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com